ఆంధ్రప్రదేశ్ - ప్రభుత్వము
అటవీశాఖ

సూచిక నెం. 646/2002/ఎఫ్.ఎస్.డి
తేది. .12.2018.

డివిజనల్ అటవీశాఖాధికారి కార్యాలయము,
సంచారదళ నిఘా విభాగము, పీలేరు.
చిత్తూరు జిల్లా.

## బహిరంగ ప్రకటన

## సంబంధించిన వారందరికి

ఇందుమూలముగా సంబంధితులందరికీ తెలియజేయునది ఏమనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లాలో ఎటువంటి రవాణా పర్మిట్లు/ ప్రభుత్వ గుర్తులు లేకుండా ఎర్రచందనము దుంగలను అక్రమ రవాణా చేయుచుండగా సంచారదళ నిఘా విభాగము, పీలేరు వారు స్వాధీన పరచుకున్న 5 కేసులకు సంబంధించిన 5 వాహనములు మరియు వాటితో పాటు పట్టుబడిన అటవీ సంపదను ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం, 1967 సెక్షన్ 44 (2)(బి) ప్రకారము ఎందుకు జప్తుచేయరాదో తెలుపుకొనుటకు అట్టి వాహన యజమానులను విచారణ నిమిత్తము డివిజనల్ అటవీశాఖాధికారి, సంచారదళ నిఘా విభాగము, పీలేరు వారి ఎదుట ఈ ప్రకటన ప్రచురించబడిన 15 రోజుల లోపల డివిజనల్ అటవీశాఖాధికారి, సంచారదళ నిఘా విభాగము, పీలేరు, చిత్తూరు జిల్లా వారి ముందు హాజరు కాలవసినదిగా విజ్ఞప్తి. పట్టుబడిన వాహనముల వివరముల కొరకు ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ వెబ్ సైట్ **www.forests.ap.gov.in** నందు చూడగలరు.

వెంకట నరసింహ [illegible]
డివిజనల్ అటవీ శాఖాధికారి,
సంచార దళ నిఘా విభాగము,
పీలేరు,
చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్ - ప్రభుత్వము
అటవీశాఖ

సూచిక నెం. 646/2002/ఎఫ్.ఎస్.డి
తేది. 15 .12.2018.

డివిజనల్ అటవీశాఖాధికారి కార్యాలయము,
సంచారదళ నిఘా విభాగము, పీలేరు.
చిత్తూరు జిల్లా.

## బహిరంగ ప్రకటన
## సంబంధించిన వారందరికి

ఈ దిగువ తెలియచేసిన వివరములు గల వాహనములను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లాలో ఎటువంటి రవాణా పర్మిట్టు/ ప్రభుత్వగుర్తులు లేకుండా ఎర్రచందనము దుంగలను అక్రమ రవాణా చేయుచుండగా చిత్తూరు జిల్లాలోని సంచారదళ నిఘా విభాగము, పీలేరు వారు స్వాధీన పరచుకొని ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం, 1967 సెక్షన్ 44 (2) ననుసరించి అధీకృత అధికారి అయిన డివిజనల్ అటవీశాఖాధికారి, సంచారదళ నిఘా విభాగము, పీలేరు వారి యెదుట హాజరు పరచడమైనది. క్రింద కనబరచిన వాహనముల యజమాని లేదా వాహనము ఎవరికి సంబంధించితే వారికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం, 1967 సెక్షన్ 44 (2) (బి) ప్రకారం ఈ ప్రకటన ప్రచురించబడిన 15 రోజుల లోపల క్రింద కనబరచిన వాహన యజమానులకు సదరు వాహనములను ఎర్రచందనముతో సహా ఎందులకు ప్రభుత్వపరము చేయరాదో తగిన కారణములను వ్రాత మూలకముగా కాని లేదా వకీలు ద్వారాకాని క్రింద సంతకము చేసిన అధికారికి తెలియచేయుటకు అవకాశం ఇవ్వడమైనది. నిర్దిష్ట కాలపరిమితిలోపల ఎటువంటి విజ్ఞాపనలు అందనిచో క్రింద సంతకము చేసిన అధికారి చట్ట ప్రకారం తగు నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు జారీ చేయుదురని తెలియజేయడమైనది.

| S. N | Division | Forest Offence No. in FSP, Piler | No. of RS logs | Quantity of RS wood in M.Tons | Date of seizures | Vehicle involved |
|---|---|---|---|---|---|---|
| 1 | DFO, FSD, Piler | UDOR No. 9/2017-18 | 5 | 0.043 | 27.12.2017 | Ford Escort bearing No. KA-09-N-6999 |
| 2 | | UDOR No. 10/2017-18 | 4 | 0.046 | 16.01.2018 | Chevrolet Tavera No. KA-16-M-2496 |
| 3 | | OR No. 80/2018-19 | 4 | 0.072 | 02.07.2018 | Toyota Qualis No. AP-01-Y-1854 |
| 4 | | UDOR No. 2/2018-19 | 4 | 0.072 | 30.08.2018 | Tata Indica car No. AP-04-AA-1673 |
| 5 | | UDOR No. 3/2018-19 | 6 | 0.070 | 14.09.2018 | Fiat car No. AP-03-BW-3697 |

(సంతకం)
డివిజనల్ అటవీ శాఖాధికారి,
సంచార దళ నిఘా విభాగము, పీలేరు,
చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
15-12-18

ఇందు నకలు అటవీ క్షేత్రాధికారి, సంచార దళ నిఘా విభాగము, పీలేరు వారి నోటీసు బోర్డు నందు కనబరచవలసినదిగా ఆదేశించడమైనది.

ఇందు నకలు అటవీ సంరక్షణాధికారి, వన్య ప్రాణి సర్కిల్, తిరుపతి వారికి సమాచార నిమిత్తమై సమర్పించడమైనది.